ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 03.01.2026 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. కృష్ణా జలాలపై రాష్ట్రం తన హక్కులను వదులుకోబోదని, ఈవిషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. గత ప్రభుత్వ హయాంలోనే కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరిగిందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు.

2. నిషేధిత CPI మావోయిస్ట్ పార్టీ , పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా అర్మ్ డ్ బెటాలియన్ కమాండర్ , బడిసే సుక్క అలియాస్ దేవ , మరో 19 మంది మావోయిస్టులు ఈరోజు తెలంగాణా DGP శివధర రెడ్డి ఎదుట హైదరాబాద్ లో లొంగిపోయారు.

3. రాష్ట్ర వ్యాప్తంగా కంటి వైద్య సేవలను పటిష్టం చేసేందుకు 'ఐ కేర్ క్లినిక్స్' ను ఏర్పాటు చేస్తామని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు.

4. రాష్ట్ర వ్యాప్తంగా చలిగాలులతో పాటు పొగమంచు వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**ఉత్తమ్ కుమార్ రెడ్డి**

కృష్ణా జలాలపై రాష్ట్రం తన హక్కులను వదులుకోబోదని, ఈవిషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని నీటి పారుదల శాఖ ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన ఆరోపించారు. ఈ మధ్యాహ్నం శాసనసభ సమావేశం ప్రారంభమైన వెంటనే కృష్ణా నది జలాల హక్కుల జరిగిన చర్చలో మంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. తెలంగాణకు 299 టిఎంసీలు, ఆంధ్రప్రదేశ్ కు 512 టీఎంసీలుగా నీటి వాటాలపై ఆ ప్రభుత్వ హయాంలోనే సంతకాలు జరిగాయని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రానికి 34 శాతం నీరు సరిపోతుందని నాటి ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు, జలవనరుల శాఖ మంత్రి హరీష్ రావు అంగీకరించారని ఆయన తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, కాళేశ్వరం ప్రాజెక్టు అనుమతుల కోసం పెట్టిన శ్రద్ధ , దీనిపై చూపలేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. పాలమూరు ప్రాజెక్టు వాటర్ సోర్సును మార్చడం వల్ల తీవ్ర నష్టం జరిగిందని ఆయన తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... నదీ జలాల విషయంలో రాష్ట్ర హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని తెలిపారు. ఈ కీలకమైన అంశంపై జరుగుతున్న చర్చలో బీఆర్ఎస్ పార్టీ హాజరు కాకపోవడం సరైందని కాదని వ్యాఖ్యానించారు.

**---Shankar**

**లొంగుబాట్లు:**

నిషేధిత CPI మావోయిస్ట్ పార్టీ, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా అర్మ్ డ్ బెటాలియన్ కమాండర్, బడిసే సుక్క అలియాస్ దేవ, మరో 19 మంది మావోయిస్టులు ఈరోజు తెలంగాణా DGP శివధర రెడ్డి ఎదుట హైదరాబాద్ లో లొంగిపోయారు. పెద్ద ఎత్తున ఆధునిక ఆయుధాలు, 2,206 తూటాలు, 20.30 లక్షల రూపాయిల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డిజిపి విలేకరులతో మాట్లాడుతూ ... ప్రస్తుత లొంగుబాటుతో మావోయిస్టు PLGA పూర్తిగా నిర్వీర్యం అయిందని అన్నారు. ఈ భారీ లోంగుబాటు తర్వాత రాష్ట్రంలో నిషేధిత పార్టీకి చెందిన 17 మంది మాత్రమే ఉన్నారని DGP చెప్పారు. వీరిలో చాలామంది ఛత్తీస్ ఘడ్ రాష్ట్రానికి చెందినవారే. ఇజ్రాయిల్ కు చెందిన అత్యాధునిక ఆయుధాలు TAVOR CQB, అమెరికాకు చెందిన COLT రైఫిఎల్ఎస్ సహా మొత్తం 48 తుపాకులు , 93 మ్యాగజైన్లు, 2 వేల కు పైగా తూటాలు స్వాధీనం చేసుకున్నామని వివరించారు . లొంగిపోయిన వారిలో తెలంగాణా రాష్ట్ర కమిటీ సభ్యుడు కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్ ఆయన సహచరి , అనుచరులు కూడా ఉన్నారు. వీరిపై తలా కోటీ 81 లక్షల 90 వేల రూపాయిల బహుమానా న్ని వారి పునరావాస ప్యాకేజీ కింద త్వరలో అంది జేస్తామని చెప్పారు. తక్షణ పునరా వాసం కోసం 25 వేల రూపాయిల చొప్పున DGP అందజేశారు. కాగా , ఈ సందర్భంగా రాజీ రెడ్డి మాట్లాడుతూ... ప్రస్తుత పరిస్థితుల్లో సాయుధ పోరాటం కొనసాగించటం కష్ట మని భావించటం, ఆరోగ్య కారణాలు , మంచి ఉపాధి దొరుకుతుందన్న కారణాలతో లొంగిపోయినట్లు చెప్పారు.

-------MSL

**ఐ కేర్ క్లినిక్స్:**

రాష్ట్ర వ్యాప్తంగా కంటి వైద్య సేవలను పటిష్టం చేసేందుకు 'ఐ కేర్ క్లినిక్స్' ను ఏర్పాటు చేస్తామని, వీటి నిర్వహణకు సరోజినీ దేవి కంటి ఆసుపత్రి 'హబ్' (Hub) గా వ్యవహరిస్తుందని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శాసనమండలికి తెలిపారు. స్క్రీనింగ్, సర్జరీల పర్యవేక్షణకు ఆప్తాల్మాలజీ నిపుణుడిని 'నోడల్ ఆఫీసర్'గా నియమించినట్లు చెప్పారు. ఈ ఉదయం ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ, ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా డే కేర్ కేన్సర్ సెంటర్లు ప్రారంభించామని, వాటిలో కేన్సర్ స్క్రీనింగ్, డయాగ్నసిస్, కీమోథెరపీ వంటి సేవలు అందిస్తున్నామని వెల్లడించారు.

**----MSL**

**భట్టి విక్రమార్క-విద్యుత్**

రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు కొత్త మంజూరైన వారికి ఉచిత విద్యుత్ అందిస్తామని ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. ఇప్పటి వరకు గృహలక్ష్మి పథకం అందని అర్హులు తమ తమ పరిధిలోని ఎంపీడీఓ, మున్సిపల్ కార్యాలయాల్లోనిబ ప్రజాపాలన అధికారులను సంప్రదించాలని ఆయన ఈరోజు శాసనసభలో సూచించారు. రాష్ట్రంలో గృహ జ్యోతి పథకం కింద ఇంతవరకు 27 లక్షలపైగా కుటుంబాలు 200 యూనిట్ల వంతున విద్యుత్ సదుపాయం పొందారని, గత నెల వరకు ప్రభుత్వం 3 వేల 593 కోట్ల రూపాయలకు పైగా విద్యుత్ పంపిణీ సంస్థలకు చెల్లించిందని వివరించారు. శాసన సభ ప్రశ్నోత్తరాల

సమయంలో ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ , అర్హులైన కుటుంబాలన్నిటికీ ఈ పథకం వర్తిస్తోందని పేర్కొన్నారు. వ్యవసాయ పంపు సెట్లకు ఉచిత విద్యుత్ కనెక్షన్ కింద ప్రభుత్వం రెండేళ్ళలో 13 వేల కోట్ల రూపాయిలపైగా ఖర్చు చేసిందని భట్టి విక్రమార్క వివరించారు.

**(Soundbyte- Dy CM)**

**MSL**

**రైతులు-పంటరుణాలు**

రాష్ట్రంలోని రైతులకు ఈ ఏడాది వానాకాలం సీజన్ లో 40 వేల కోట్ల రూపాయిల పంట రుణాలు ఇచ్చామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. యాసంగి సీజన్ లో కూడా అవసరమైన మేర రుణాలు పంపిణీ అయ్యేలా చూస్తామని మంత్రి హామీ ఇచ్చారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు.

**MSL**

**రాష్ట్రపతి నిలయం**

సికింద్రాబాద్ రాష్ట్రపతి నిలయంలో రెండవ ఉద్యాన్ ఉత్సవ్ ఈరోజు ప్రారంభమైంది. ఈనెల 11వ తేదీ వరకు కొనసాగుతుంది. ఈ సందర్భంగా ప్రజలు ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు రాష్ట్రపతి నిలయాన్ని ఉచితంగా సందర్శించవచ్చు. అయితే...రాష్ట్రపతి భవన్ వెబ్ సైట్ లో , లేదా రాష్ట్రపతి నిలయం దగ్గర ఏర్పాటు చేసిన కియోస్క్ ద్వారా పేర్లను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.

**MSL**

**కొండగట్టు**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా, కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి అనుబంధంగా తిరుమల తిరుపతి దేవస్థానం  35 కోట్ల  19 లక్షల రూపాయల అంచనాతో వసతులు ఏర్పాటు చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ ఆ అభివృద్ధి పనులకు ఆయన ఈరోజు శంకుస్థాపన చేశారు.  96 గదుల ధర్మశాల , దీక్ష విరమణ మండపం నిర్మిస్తారు. టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు  , తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు,  పవన్ కళ్యాన్ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**డెస్క్**

**YEAR ENDER-TECHNOLOGY 2025 సంవత్సరం**

భారతదేశం అభివృద్ధిలో పురోగమన అధ్యాయంగా నిలిచింది.  ఈ ప్రత్యేక సిరీస్ , 'సంస్కరణల సంవత్సరం'లో 2025 వ సంవత్సరం ఆర్థిక రంగంలో ప్రగతి గురించి ఒక నివేదికగా అందిస్తున్నాము.

**VOICE CAST:**

2025లో సమానత్వం, ఆవిష్కరణలు, సాంకేతికత, గ్లోబల్ ప్రభావం రంగాల్లో భారత్ సాధించిన పురోగతికి అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు లభించింది.  25.5 గిని index ర్యాంకింగ్ తో భారత్ ప్రపంచంలోనే అత్యంత సమానత్వం ఉన్న దేశాల్లో

ఒకటిగా నిలిచిందని ప్రపంచ బ్యాంక్ నివేదిక తెలియచేసింది. ఈ సూచీలో భారత్ - చైనా, అమెరికాతో పాటు జీ 7, జీ20 దేశాలన్నిటికన్నా ముందంజలో ఉంది. అంతర్జాతీయ కార్మిక సంస్థ ( ILO) నివేదిక ప్రకారం , భారత్లో సామాజిక భద్రతా కవరేజ్ 2015లోని 19 శాతం నుంచి 2025 నాటికి 64.3 శాతానికి పెరిగింది. భారత డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్కు కూడా ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు లభించాయి. అంతర్జాతీయ ద్రవ్యనిధి ( IMF), యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ ( UPI)ను ప్రపంచంలోనే అతిపెద్ద రియల్టైమ్ చెల్లింపుల వ్యవస్థగా గుర్తించింది. ప్రపంచవ్యాప్తంగా జరిగే లావాదేవీల్లో 49 శాతం UPI ద్వారా జరుగుతున్నాయి. అమూర్త ఆస్తుల పెట్టుబడుల్లో భారత్ సాధించిన గణనీయమైన వృద్ధిని ప్రస్తావించిన ప్రపంచ మేధో సంపత్తి సంస్థ (WIPO), జ్ఞానాధారిత ఆర్థిక వ్యవస్థ వైపు మార్పును ఈ అభివృద్ధి సూచిస్తోందని పేర్కొంది. పేదరిక నిర్మూలనలో కూడా భారత్ గణనీయమైన విజయం సాధించింది. గత దశాబ్దంలో 17.1 కోట్లకు పైగా ప్రజలు తీవ్రమైన పేదరికం నుంచి బయటపడ్డారు. యునెస్కో గుర్తింపులు , గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్లో 38వ స్థానానికి చేరుకోవడంతో , సాంస్కృతిక, సృజనాత్మక రంగాలలో భారత్ స్థానం మరింత బలోపేతమైంది.

**NSD**

**సావిత్రిబాయి పూలే జయంతి**

సామాజిక కార్యకర్త , మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహిం చారు. ఆమె విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**జనగామ**

అక్షరాలను ఆయుధంగా చేసి స్త్రీలను ప్రగతి మార్గం పట్టించిన సావిత్రిబాయి పూలే జీవితం స్ఫూర్తి దాయకమని జనగామ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి. హరిప్రసాద్ యాదవ్ అన్నారు. బార్ అసోసియేషన్ హాల్లో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

**సంగారెడ్డి**

సంగారెడ్డిలో జరిగిన పూలే జయంతి కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**మహబూబాబాద్**

మహబూబాబాద్ జిల్లా అధికారి రాజేశ్వర్ సావిత్రిబాయి పూలేకు నివాళులర్పిస్తూ....

బైట్ ... రాజేశ్వర్ ... విద్యా శాఖ అధికారి

పిటిసి, సంగారెడ్డి/జనగామ/MHBBD

**చలి గాలులు**

రాష్ట్ర వ్యాప్తంగా చలిగాలలు పెరగడంతో పాటు పొగమంచుకప్పుకుంటోంది. చాలా ప్రాంతాల్లో ఉదయం 9 గంటల వరకు మంచుతెర వీడడం లేదు. ఫలితంగా , దారి కనిపించక వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విమాన రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. కొన్ని విమాన సర్వీసులను దారి మళ్లించగా, మరికొన్నిటిని రద్దు చేశారు. చలి తీవ్రత మరో రెండు రోజులు పాటు ఎక్కువగా ఉంటుందని, ముఖ్యంగా ఉమ్మడి నల్లగొండ , ఖమ్మం జిల్లాల్లో దీని ప్రభావం

ఎక్కువగా ఉంటుందని వాతావరణ కేంద్రం తెలిపింది. రాత్రివేళల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గుతున్నాయి.

డెస్క్

**భద్రత వారోత్సవాలు**

రాష్ట్ర వ్యాప్తంగా రహదారి భద్రతా వారోత్సవాలు కొనసాగుతున్నాయి. ఈరోజు సూర్యాపేటలో జరిగిన కార్యక్రమంలో సూర్యాపేట ఆర్టీవో జయప్రకాష్ రెడ్డి వాహన చోధకులకు అవగాహన కల్పించారు.

పిటిసి, నల్గొండ

**జనగామ వారోత్సవాలు**

రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా జనగామలో జిల్లా రవాణ శాఖ వాహన చోధకులకు అవగాహన, ఉచిత వైద్య శిబిరం నిర్వహించింది.

పిటిసి, జనగామ

**విబి జి రాంజి పథకం**

ఉపాధి హామీ పథకంలో తెచ్చిన మార్పులు రైతులకు , రైతు కూలీలకు మేలు చేసేవిగా ఉన్నాయని నల్లగొండ మండలం , పానగల్లు చెందిన భీమనపల్లి శ్రీకాంత్ అనే రైతు తెలియజేశారు.

పీటీసీ, నల్లగొండ

**భువనగిరి ఓటరు జాబితా**

యాదాద్రీ భువనగిరి జిల్లాలోని పురపాలక సంఘాల ఓటర్ల ముసాయిదా జాబితాను సమగ్రంగా పున పరిశీలించాలని కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు.

పిటిసి, యాదాద్రీ భువనగిరి